మాల్: చింతపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళి

హాలియాలో అంబేద్కర్ విగ్రహం వద్ద జోహార్ బాబా సాహెబ్ అంటూ నినాదాలు చేస్తున్న మాలమహానాడు నాయకులు

గట్టుప్పల్: తాసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించిన తాసీల్దార్ లావణ్య

శాలిగౌరారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మండల ప్రజాప్రతినిధులు

కేతేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పీఏపల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళి...

మర్రిగూడలో అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న వివిధ పార్టీల, సంఘాల నాయకులు

నల్లగొండలోని డీవీఎం బీఈడీ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన శిక్షణ విద్యార్థులు

అడవిదేవులపల్లి: అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

జోహార్ బాబా సాహెబ్

● జిల్లావ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు ● నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

హాలియా, డిసెంబర్ 6: బడుగు వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. బుధవారం హాలియాలో ఆయా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని నిర్వహించారు. హాలియా బస్టాండ్ ఎదుట, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చల్మారెడ్డిగూడెం జడ్పీహెచ్ఎస్‌లో, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నమల్ల సత్యం, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి జంగాల లక్ష్మి, జిల్లా అధ్యక్షుడు లక్కుమల్ల మధుబాబు, పాండురంగయ్య, లింగయ్య, రాంబాబు, సైదీష్ ఉన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

కేతేపల్లి : అంబేద్కర్ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థుమారయ్య, నాయకులు ఆదిమళ్ల సుధీర్, లింగయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘాల..

కట్టంగూర్: అంబేద్కర్ వర్ధంతిని బుధవారం మండలంలోని మునుకుంట్ల, పామనుగుండ్ల, చెర్వుఅన్నారం, అయిటిపాముల, కట్టంగూర్‌లో ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, సర్పంచ్ అనితాసుధీర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నరేందర్, ఉపాధ్యక్షుడు శంకర్, సభ్యులు భిక్షపతి, రామలింగయ్య, నూకబత్తిని రాజు, నరేష్ ఉన్నారు.

అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్..

శాలిగౌరారం: అంబేద్కర్ వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఆ అసోసియేషన్ మండలాధ్యక్షుడు జానయ్య, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సైదులు, భాస్కర్, వెంకటనారాయణ, చింతదనుంజయ్య, బట్ట సైదులు, శంకరయ్య, నర్సింహ్మ, పాపారావు, జడ్పీటీసీ ఎర్ర రణీలా యాదగిరి, సమరంరెడ్డి, షేక్ ఇంతియాజ్, జనార్ధన్, నక్క మల్లేష్, గణేశ్ పాల్గొన్నారు.

తాసీల్దార్ కార్యాలయంలో..

గట్టుప్పల్: తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ లావణ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

చింతపల్లి మండల కేంద్రం..

మాల్ : చింతపల్లి మండల కేంద్రంతో పాటు వింజమూర్‌లో అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. వింజమూరి కృష్ణమాదిగ, ఆరెకంటి రాధాకృష్ణ, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

పెద్దఅడిశర్లపల్లి : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏపల్లిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొండల్, పోతెం సహదేవుడు, నాగరాజు, కృష్ణయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ..

మర్రిగూడ: మండలంలోని తమ్మడపల్లి, మర్రిగూడ గ్రామాల్లో బీఆర్ఎస్‌తో పాటు పలు కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ రజాక్, నాయకులు శ్రీనివాస్, ముత్యాలు గౌడ్, మల్లేశం, వెంకటేష్, రాములు, శ్రీనునాయక్, యాదయ్య, ముత్తయ్య, శ్రీను, శ్రీనివాస్, యాదగిరి, బాలసుందర్ రావు, నర్సింగ్‌రావు, నాగిళ్ల శివ, యంజాల శ్రీను, అనిల్,గణేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం...

మునుగోడు: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రమోద్‌కుమార్, ప్రతాప్, నాగరాజు, విజయ్ భాస్కర్, సైదులు, శ్రీకాంత్, సాయి, రమేష్, పండు, ప్రణయ్, బెల్లపురాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలి

రామగిరి: అంబేద్కర్ స్ఫూర్తిని నేటి తరం యువత, విద్యార్థులు కొనసాగించాలని నల్లగొండలోని చర్లపల్లిలోని డీవీఎం విద్యా సంస్థల బీఈడీ, ఎంఈడీ, డీఈడీ కళాశాలల ప్రిన్సిపాల్స్ నారాయణరెడ్డి, రామకృష్ణ, శ్రీదేవి సూచించారు. శ్రీధర్, సత్యనారాయణ, నాగయ్య, రవి, వెంకటేశ్వర్లు, శ్రీధర్‌రెడ్డి, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ సంస్థలో ..

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సీఐ) నల్లగొండ డిపోలో ఉద్యోగులు అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంస్థ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖైసర్ అలీ, సుకుమార్, సతీష్‌రెడ్డి, ప్రశాంత్, రాఘవేంద్ర, రమావత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిప్పర్తిలో..

తిప్పర్తి: దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిప్పర్తి మాజీ సర్పంచ్ జాకటి మోషమాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. నాయకులు గిరి, బాబర్, నూకలవెంకన్న పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తిదాయకం ..

నీలగిరి: భావితరాలకు అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని డీఎంహెచ్ఓ డాక్టర్ కొండల్ రావు అన్నారు. బుధవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ అరుంధతి, డాక్టర్ దుర్గయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలను...

దామరచర్ల : మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బైరం బాలగుర్వయ్య, గోపి, శంభయ్య, గోపాల్, సురేష్ తదితరులున్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

అడవిదేవులపల్లి: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేవీపీఎస్ నాయకులు దేవతల సైదులు అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంజనేయులు, లింగయ్య, కొండలు, భిక్షం, వెంకటేశ్వర్లు, మహేష్, సైదులు, రామాంజనేయులు, రవికుమార్, లాలు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల ఆధ్వర్యంలో...

వేములపల్లి : అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని సర్పంచ్ అంకెపాక రాజు అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని సల్కునూరులో ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జనార్ధన్, కూలీలు పాల్గొన్నారు.

కొండభీమనపల్లిలో..

దేవరకొండరూరల్: మండలంలోని కొండభీమనపల్లిలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. డివైజాక్ రాష్ట్ర చైర్మన్ ఎర్ర కృష్ణజాంబవ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నర్సింహా, ఎల్లేష్, ఎర్రవిజయ్, విష్ణు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి..

కొండమల్లేపల్లి: అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. జడ్పీ హెచ్ఎస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఇన్‌చార్జి హెచ్ఎం సీనయ్య, చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ రేఖాశ్రీధర్‌రెడ్డి, ఎమ్మార్పీస్ ఇన్‌చార్జి సహదేవులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సమ సమాజం కోసం..

మిర్యాలగూడ రూరల్: సమసమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ కృషి చేశారని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నందికొండలో...

నందికొండ: నందికొండలో మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. హిల్‌కాలనీలోని బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి గుంటి కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. బత్తుల ప్రకాష్, మోహన్‌రావు, ఏఎన్ఎల్ రాజు, మర్రి కస్పాల్, జోజి, శ్యాంసన్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో...

దామరచర్లలో అంబేద్కర్ విగ్రహం వద్ద..

నల్లగొండలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి డీఎంహెచ్ఓ డాక్టర్ కొండల్‌రావు నివాళి